# బీజేపీ కార్యాలయానికి 850 గజాల స్థలం రిజిస్ట్రేషన్



**పార్వతీపురం (జర్నలిస్ట్ ఫైల్) :** పార్వతీపురం మన్యం జిల్లా బీజేపీ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన 850 గజాల స్థలాన్ని విజయవంతంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి పొలిమేర శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి పర్యటనలోనే ఈ ప్రక్రియ పూర్తి కావడం పార్టీ శ్రేణులకు సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.

జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు నాయకత్వంలో రాష్ట్ర బిల్డింగ్ కమిటీ కన్వీనర్ వి. రమేష్, రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, రాష్ట్ర బిల్డింగ్ కమిటీ సభ్యుడు బొత్స సురేష్‌తో పాటు జిల్లా నాయకుల సమక్షంలో స్థల రిజిస్ట్రేషన్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడి సహకారంతో బాధ్యతలు చేపట్టిన తొలి రోజే పార్టీ కార్యాలయానికి స్థలం ఖరారు కావడం సంస్థాగత బలోపేతానికి కీలక అడుగుగా అభివర్ణించారు.

రాబోయే రోజుల్లో పార్వతీపురం మన్యం జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేస్తామని పొలిమేర శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొరియా పెట్టుబడులకు ఏపీ రెడ్‌కార్పెట్



- **3ఎస్ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానంతో పరిశ్రమలకు భరోసా**
- **ఏపీ-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్, సంయుక్త శిక్షణ అకాడమీ, కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటుకు లోకేష్ ప్రతిపాదన**



**సియోల్ (సౌత్ కొరియా):** దక్షిణకొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్-హే సిసిలియా చుంగ్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సియోల్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తున్న 3S (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుంది. భారత్ లో ఆంధ్రప్రదేశ్ ను అత్యంత స్థిరమైన, నమ్మకమైన కేంద్రంగా చేసుకునేలా పరిశ్రమదారులను ప్రోత్సహించాలని కోరారు. ఏపీలో అందించే పన్నురాయితీలు, తక్కువధరకే భూమి, సబ్సిడీలు పరిశ్రమదారులకు మద్దతుగా నిలుస్తాయని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో తూర్పుతీరంలో సురక్షితమైన, నమ్మకమైన, స్నేహపూర్వక ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుంది. దీనివల్ల ప్రపంచ సప్లయ్ చైన్ నష్టాలను కూడా తగ్గించడానికి ఆస్కారమేర్పడుతుంది. కేవలం భారీ పరిశ్రమలేకాకుండా గ్రీన్ ఎనర్జీ, వినియోగ వస్తువులు, మోడరన్ రిటైల్, టూరిజం, అడ్వాన్స్ డ్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కొరియన్ పెట్టుబడులకు ఏపీ స్వాగతం పలుకుతోంది. ఫ్యాక్టరీల ప్రారంభానికి ముందే కొరియన్ వర్క్ స్టాండర్డ్స్, లాంగ్వేజ్, కల్చర్ పై స్థానిక యువతను సిద్ధం చేసేందుకు దక్షిణ కొరియాతో కలిసి సంయుక్త శిక్షణా అకాడమీలను ఏర్పాటుచేసేందుకు ఆంధ్రప్రదేశ్ విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖలు సంసిద్ధంగా ఉన్నాయి. ఏపీలో కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలి అని లోకేష్ కోరారు.

భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ కు సొంతమైన రెండో అతి పొడవైన తీరప్రాంతం, ప్రధానమైన డీప్ వాటర్ పోర్ట్స్ (విశాఖపట్నం, కృష్ణపట్నం, కొత్తగా రాబోయే 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు) వల్ల తక్కువ ఖర్చుతో ఎగుమతులకు లాంచ్ ప్యాడ్ అయ్యే అవకాశముంది. కొరియా వ్యాపారాలకు భారతీయ మార్కెట్ లో ప్రవేశం కల్పించి, తద్వారా మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, ఐరోపా దేశాలకు విస్తరించేందుకు వీలు కల్పిస్తుంది. భారత్-కొరియా వ్యూహాత్మక భాగస్వామ్యానికి అనుబంధంగా ప్రత్యేకమైన ఆంధ్రప్రదేశ్-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్, ఇరు ప్రాంతాల నడుమ వార్షిక ఆర్థిక భాగస్వామ్య చర్చలకు చొరవచూపండి. శాశ్వత వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి, విశాఖపట్నం - బుసాన్/ఇంచియాన్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ లోని యూనివర్సిటీల్లో కొరియన్ లాంగ్వేజ్ సెంటర్లు, డైరెక్ట్ ఎయిర్ కనెక్టివిటీకి చొరవ చూపాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# నటనకు నిత్య నిఘంటువు... 'గుమ్మడి'కి తెనాలి ఘన నివాళి





**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) :** ఒక నటుడు పాత్రలను పోషిస్తాడు... కానీ కొన్ని అరుదైన వ్యక్తిత్వాలు పాత్రల్లోనే జీవిస్తాయి. అలాంటి అరుదైన మహానటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు. ఆయన జన్మించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా తెనాలి వేదికగా నిర్వహించిన శతజయంతి వేడుకలు కేవలం స్మారక సభగా కాకుండా, తెలుగు సినీ చరిత్రకు అంకితమైన సాంస్కృతిక మహోత్సవంగా నిలిచాయి.

స్థానిక శ్రీ రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాసనసభ ఉపసభాపతి కె. రఘురామకృష్ణంరాజు, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, సినీ నటుడు మురళీమోహన్, నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమా, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, నటి దేవాబత్తుని ప్రభారమేష్, గుమ్మడి కుటుంబ సభ్యులు పాల్గొని మహానటుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**నాటకంతో ఆరంభం... జ్ఞాపకాలతో ముగ్ధం :** వేడుకలకు ముందు ద్వారబంధల చంద్రయ్య నాయుడు బృందం ప్రదర్శించిన సామాజిక నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనంతరం గుమ్మడి వెంకటేశ్వరరావు జీవిత ప్రస్థానాన్ని ప్రతిబింబించే ప్రత్యేక వీడియో డాక్యుమెంటరీని ప్రదర్శించారు. బాల్యం నుంచి సినీ ప్రపంచంలో ఆయన సాధించిన అగ్రస్థానం వరకు ప్రతి ఘట్టాన్ని అత్యంత హృద్యంగా ఆవిష్కరించిన ఈ ప్రెజెంటేషన్ సభలోని ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది.

నలుపు-తెలుపు యుగం నుంచి రంగుల చిత్రాల వరకు గుమ్మడి పోషించిన చిరస్మరణీయ పాత్రలు, ఆయన పలికిన సంభాషణలు, సహనటులతో ఉన్న అనుబంధాలు, దర్శకులు చెప్పిన విశేషాలు, సామాజిక సేవలు, కుటుంబ జీవితంలోని అరుదైన దృశ్యాలు వరుసగా తెరపై ఆవిష్కృతమవుతుండగా సభికులు పలుమార్లు చప్పట్లతో స్పందించారు. వృద్ధ సినీ అభిమానులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటే, యువతకు గుమ్మడి నటనలోని మహోన్నతతను పరిచయం చేసిన అరుదైన ప్రదర్శనగా ఇది నిలిచింది.

**కళాసేవకు గౌరవం... విశిష్ట పురస్కారం :** ఈ సందర్భంగా రంగస్థల, సాహిత్య రంగాలకు విశేష సేవలందించిన ఆచార్య అప్పాజ్యోస్యుల సత్యనారాయణకు "గుమ్మడి విశిష్ట కళా పురస్కారం"ను ముఖ్య అతిథులు ప్రదానం చేశారు. పురస్కారం స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గుమ్మడి పేరుతో పురస్కారం అందుకోవడం జీవితంలో అత్యంత గౌరవప్రదమైన సందర్భమని అన్నారు. గుమ్మడి కళాకారుడిగానే కాదు, విలువలకు ప్రతీకగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు.

**"గుమ్మడి జీవితం ఒక తెరిచిన పుస్తకం":** ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, గుమ్మడి వ్యక్తిత్వం ప్రతి కళాకారుడికి మార్గదర్శకమన్నారు. "ఒక ముగింపు తర్వాత మరో కొత్త జీవితం ప్రారంభమవుతుంది. గుమ్మడి జీవితం ఒక తెరిచిన పుస్తకం. ఆయన క్రమశిక్షణ, అంకితభావం, వినయం ఆయనను శిఖరాగ్రానికి చేర్చాయి" అని పేర్కొన్నారు.

హీరోలు మారినా, తరాలు మారినా మూడు దశాబ్దాల పాటు తెలుగు సినీ పరిశ్రమలో స్థిరంగా నిలిచిన క్యారెక్టర్ ఆర్టిస్టు గుమ్మడేనని ఆయన అన్నారు. సుమారు 600 చిత్రాల్లో నటించి ప్రతి పాత్రకు ప్రత్యేకమైన జీవం పోసిన మహానటుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. నంది అవార్డుల్లో ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టు విభాగాన్ని గుమ్మడి పేరుతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**అన్ని పాత్రల్లోనూ అద్భుతం :** శాసనసభ ఉపసభాపతి కె. రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ, తెనాలిలో గుమ్మడి శతజయంతి వేడుకలు జరగడం గర్వకారణమన్నారు. ఎలాంటి పాత్రనైనా సహజత్వంతో పోషించి ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన నటుడు గుమ్మడి మాత్రమేనని అన్నారు. ఆయన నటన తెలుగు సినిమాకు ఒక విశ్వవిద్యాలయం వంటిదని అభివర్ణించారు.

సినీ నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ, గుమ్మడి నటనలోని సహజత్వం ప్రతి తరం నటులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఇతర ప్రముఖులు కూడా గుమ్మడి వ్యక్తిత్వం, కళాసేవలు, సినీ ప్రయాణంలోని విశిష్టతను గుర్తుచేసుకున్నారు.

**తరతరాలకు స్ఫూర్తిగా... :** వేడుక చివర్లో గుమ్మడి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం ముగిసే సమయానికి సభలో ఒకే భావన వ్యక్తమైంది-గుమ్మడి శరీరంగా మన మధ్య లేకపోయినా, ఆయన పోషించిన పాత్రలు, విలువలు, మానవత్వం, నటన శాశ్వతంగా తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయి.

గుమ్మడి శతజయంతి వేడుకలు ఒక మహానటుడికి నివాళి మాత్రమే కాదు... తెలుగు సంస్కృతి, నటన, విలువలను కొత్త తరానికి పరిచయం చేసిన చారిత్రాత్మక సాంస్కృతిక వేడుకగా చిరస్మరణీయంగా నిలిచాయి.

# ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదు

- **విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థే ప్రభుత్వ లక్ష్యం**
- **రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు**





**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఏపిఎస్ఆర్టీసి ని ప్రైవేటీకరణ చేసే ప్రసక్తే లేదని, విద్యుత్ బస్సులతో ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసి ప్రైవేటీకరణ జరుగుతుందన్న ప్రచారం పూర్తిగా నిరాధారమని, సంస్థ ఆస్తులు, డిపోలు, భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేయబోవడం లేదన్నారు. ఈ విషయంలో ఉద్యోగ సంఘాలతో సంపూర్ణ సంప్రదింపులు కొనసాగిస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. ఉద్యోగులు, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా వాస్తవాలను మాత్రమే విశ్వసించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంపై కొన్ని వర్గాలు, ఉద్యోగ సంఘాలు వ్యక్తం చేస్తున్న సందేహాలు, మీడియాలో వస్తున్న పలు కథనాల నేపథ్యంలో గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించడం, పర్యావరణ హితంగా తీర్చిదిద్దడం, ప్రయాణికులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు.

**విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడంలో ప్రైవేటీకరణకు తావు లేదు... :** రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎస్ఆర్టీసీని ప్రైవేటీకరిస్తోందని, డిపోలు లేదా సంస్థకు చెందిన ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఏపిఎస్ఆర్టీసీకి చెందిన అన్ని భూములు, డిపోలు, భవనాలు, ఇతర స్థిరాస్తులు యథావిధిగా ఏపిఎస్ఆర్టీసీ యాజమాన్యంలోనే కొనసాగుతాయని తెలిపారు. విద్యుత్ బస్సులను సరఫరా చేసే సంస్థలకు కేవలం ఒప్పంద కాలంలో సేవల నిర్వహణకు అవసరమైన మేరకు మాత్రమే సంస్థ ప్రాంగణాలను వినియోగించుకునే అనుమతి ఇస్తున్నామని, ఎలాంటి లీజు, యాజమాన్య బదిలీ లేదా ఆస్తుల బదిలీ జరగదని స్పష్టం చేశారు.

**ప్రస్తుతం కూడా 26 శాతం డీజిల్ బస్సులు హైర్ పద్ధతిలోనే...:** ప్రస్తుతం ఏపిఎస్ఆర్టీసీలో సుమారు 26 శాతం డీజిల్ బస్సులు హైర్ విధానంలో నడుస్తుండగా, మిగిలిన 74 శాతం బస్సులు సంస్థకు చెందినవేనని తెలిపారు. ఇదే విధానంలో విద్యుత్ బస్సులను కూడా హైర్ ప్రాతిపదికన నడపడం జరుగుతుందని వివరించారు.

**దేశవ్యాప్తంగా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకం... :** విద్యుత్ బస్సుల ప్రవేశపెట్టడం రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా రూపొందించిన పథకం కాదని, ఇది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ౹ావీ వ-దీబం ౹ావఝు ౹ాఎష్ట్రవఎవలో భాగమని తెలిపారు. దేశవ్యాప్తంగా 5 లక్షలకు పైగా జనాభా ఉన్న పట్టణాలకు సేవలు అందించేందుకు మొత్తం 10,000 విద్యుత్ బస్సులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ పథకంలో భాగంగా 22 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలకు ఒకే విధమైన విధానంలో బస్సులు కేటాయించబడుతున్నాయని చెప్పారు.

విద్యుత్ బస్సుల కొనుగోలు, సరఫరా కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన CESL దేశవ్యాప్తంగా పోటీ టెండర్లు నిర్వహించిందన్నారు. ఈ టెండర్లు Gross Cost Contract (GCC) విధానంలో జరిగాయని, ఇందులో బస్సులను సరఫరా చేసే సంస్థే బస్సులను సమకూర్చుతుందని, నిర్వహణ బాధ్యతతో పాటు డ్రైవర్లను కూడా సంస్థే సమకూర్చుకుంటున్నారు.

అయితే బస్సులు నడిచిన కిలోమీటర్ల ఆధారంగా చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా అమలవుతున్న ఏకరీతి విధానమని ఆయన వివరించారు. ఈ GCC విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోమీటరుకు రూ. 24 సబ్సిడీ అందజేస్తోందన్నారు. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలిపారు.

**రాష్ట్రానికి 750 విద్యుత్ బస్సులు... :** CESL నిర్వహించిన జాతీయ స్థాయి పోటీ టెండర్లలో విజేతగా నిలిచిన పినాకిల్ సంస్థ ద్వారా రాష్ట్రంలో 750 విద్యుత్ బస్సులను 11 పట్టణాల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఇందుకై అవసరమైన చోట కొత్త డిపోలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సింహపురి, విశాఖపట్నం, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్న చోట కొత్త డిపోలు, ఛార్జింగ్ మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అదే విధంగా విజయవాడ (విద్యాధరపురం), గుంటూరు, నెల్లూరు మరియు తిరుపతి ప్రాంతాల్లో స్థలాభావం కారణంగా కొన్ని షెడ్యూళ్లను సమీప డిపోలకు మార్చాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. దీంతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను ప్రభుత్వం గమనించిందని, ప్రభుత్వ భూములు లేదా ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

**ఏ ఒక్క ఉద్యోగికీ నష్టం జరగదు... :**

విద్యుత్ బస్సుల ప్రవేశంతో ఉద్యోగులను తొలగించడం, అదనపు సిబ్బందిగా ప్రకటించడం లేదా నిరుద్యోగులుగా మార్చడం వంటి చర్యలు ఏవీ ఉండవని స్పష్టం చేశారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యల్ప ఇబ్బందులతో ఈ మార్పును అమలు చేస్తామని తెలిపారు.

**Sustainable Electric Mobility Policy--4.0 అమలు... :**

రాష్ట్ర ప్రభుత్వం Sustainable Electric Mobility Policy (SEMP)-4.0 ప్రకారం 2024-2029 మధ్యకాలంలో ఏపిఎస్ఆర్టీసీలోని డీజిల్ బస్సులను దశలవారీగా విద్యుత్ బస్సులుగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిశీలిస్తోంది... :**

కేంద్ర ప్రభుత్వం GCC విధానాన్ని అమలు చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పలు ప్రత్యామ్నాయ విధానాలను కూడా అధ్యయనం చేస్తోందన్నారు. వాటిలో ఐతీఎ ౹ాఝుంవ వీశీసవశ్రీ, =ుజ డ్రైవర్ల వినియోగం, సాధారణ మెకానికల్ నిర్వహణను ౹ాూ౹ా=ుజ సిబ్బందితో నిర్వహించడం, విద్యుత్ వ్యవస్థ, బ్యాటరీలు వంటి కీలక భాగాల నిర్వహణను తయారీ సంస్థకే అప్పగించడం వంటి నమూనాలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

**ఉద్యోగ సంఘాలతో చర్చలు కొనసాగుతున్నాయి... :** ఉద్యోగ సంఘాలు, జేూజ ప్రతినిధులతో ఇప్పటికే చర్చలు జరిపామని, వారి సూచనలు, అభిప్రాయాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు. ఉద్యోగులకు ఎలాంటి నష్టం కలగకుండా, సంస్థ ప్రయోజనాలను కూడా కాపాడే విధంగా ముఖ్యమంత్రి ఆమోదంతో తుది విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు.

**అన్ని బస్సుల్లో ఏసీ సేవలే లక్ష్యం... :** ప్రస్తుతం౹ాూ౹ా=ుజ బస్సుల సగటు వయస్సు 7 సంవత్సరాలకు పైగా ఉందన్నారు. ప్రజలకు అత్యాధునిక సేవలు అందించేందుకు భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో నడిచే పల్లె వెలుగు సేవలు సహా అన్ని విభాగాల్లో దశలవారీగా పూర్తిస్థాయి ఎయిర్ కండీషన్డ్ విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి లక్ష్యమని తెలిపారు.

**శ్రీశక్తి, దివ్యాంగశక్తి పథకాల రీయింబర్స్మెంట్‌పై వివరణ... :** ఉద్యోగ సంఘాలు ప్రస్తావించిన శ్రీశక్తి, దివ్యాంగశక్తి పథకాల కింద 100 శాతం రీయింబర్సుమెంట్ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా సుమారు రూ. 350 కోట్లు, సంవత్సరానికి దాదాపు రూ. 4,200 కోట్లు౹ాూ౹ా=ుజ ఉద్యోగుల వేతనాల కోసం వ్యయం చేస్తోందని తెలిపారు. సంస్థ ఆర్థిక పరిస్థితి, అవసరాలను సమగ్రంగా పరిశీలించిన తరువాతే రీయింబర్సుమెంట్ విధానాన్ని అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో అవసరమైతే ప్రభుత్వం మరింత సహకారం అందిస్తుందని చెప్పారు.

**నాణ్యత సమస్య తలెత్తకుండా +జజ విధానం అమలు... :** విద్యుత్ బస్సుల సాంకేతికత ఇప్పటికీ అభివృద్ధి దశలోనే ఉందని, గత 5-6 సంవత్సరాలుగా మాత్రమే ఈ సాంకేతికత విస్తృతంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం నేరుగా౹ా1 పద్ధతిలో కొనుగోలు చేస్తే నాణ్యతపై సమస్యలు తలెత్తే అవకాశముందని, అందుకే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా GCC విధానాన్ని అమలు చేస్తోందన్నారు. అయినప్పటికీ ఉద్యోగుల ప్రయోజనాలు, నాణ్యత, దీర్ఘకాల నిర్వహణ, ప్రభుత్వ ఆర్థిక సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రత్యామ్నాయ విధానాలపై కూడా రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం కొనసాగిస్తోందని తెలిపారు.

**దశలవారీ వ్యయ నిర్వహణ... :** ప్రతి సంవత్సరం సుమారు 2,000 బస్సులను ఒకేసారి కొనుగోలు చేస్తే దాదాపు రూ. 3,000 కోట్ల భారీ పెట్టుబడి అవసరమవుతుందని తెలిపారు. అందువల్ల కిలోమీటరు ప్రాతిపదికన చెల్లింపులు చేసే విధానంలో ప్రభుత్వంపై ఒక్కసారిగా ఆర్థిక భారం పడకుండా, ఉద్యోగుల సేవలను గరిష్ఠంగా వినియోగించుకునే విధానాన్ని రూపొందిస్తున్నామని వివరించారు.

**పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ... :** దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వావీ వ-దీబం ౹ావఝు పథకం కింద GCC విధానంలోనే విద్యుత్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. అస్సాం, కేరళలో మాత్రమే పరిమిత సంఖ్యలో ప్రభుత్వ కొనుగోలు బస్సులు ఉన్నాయన్నారు. కేంద్ర-రాష్ట్ర నిధులతో డిపోలను ఆధునికీకరించి, బస్సుల నిర్వహణ కోసం మాత్రమే ప్రాంగణ వినియోగానికి అనుమతి ఇస్తున్నామన్నారు. ఉద్యోగుల్లో ఉన్న ప్రధాన ఆందోళన ఉద్యోగ భద్రతపై అపోహలేనని, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పూర్తి ఉద్యోగ భద్రత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా భవిష్యత్తులో కూడా APSRTCనే బస్సులను నిర్వహిస్తుందని, రూట్ల ప్రైవేటీకరణ ఉండదన్నారు. కండక్టర్లు APSRTC ఉద్యోగులే ఉంటారన్నారు. డ్రైవర్ల ఖాళీలు భర్తీ అయ్యే వరకు మాత్రమే Wet Leasవ విధానం అమలులో ఉంటుందన్నారు. అనంతరం APSRTC డ్రైవర్లతోనే Dry Lease విధానాన్ని అమలు చేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఏపిఎస్ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రంహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

# వైద్య విద్యకు నాణ్యతే ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

వివిధ విభాగాల్లో పదోన్నతికి అర్హులైన వారు లేకపోవడంతో ఖాళీలు పేరుకుపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు పెంపు అంశాన్ని ప్రభుత్వం పరిశీలించేందుకు సమగ్ర ప్రతిపాదనను రూపొందించాలని డీఎంఈ డాక్టర్ విష్ణువర్ధన్ ను మంత్రి శ్రీ సత్యకుమార్ గురువారంనాడు ఆదేశించారు. రాష్ట్రసచివాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో బడ్జెట్, కేంద్ర సాయం వినియోగశీ తీరుపై ఉన్నతాధికారులతో సమగ్రంగా మూడు గంటలకుపైగా మంత్రి సమీక్షించారు.

**నాణ్యమైన వైద్య విద్య అతి కీలకం :** ప్రజల ఆరోగ్య సంరక్షణకు అతి కీలకమైన నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సమర్థులైన వైద్యుల అవసరం ఉన్నందున రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్య విద్య అందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎన్ఎంసీ ప్రమాణాల మేరకు అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలని మంత్రి స్పష్టంచేశారు. ఈ అంశానికి సంబంధించి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన ఆరోగ్య విశ్వవిద్యాలయం అధికారులు కొంతమేరకు కఠినంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలల్లో అవసరాల మేరకు బోధన వసతులు లేకున్నా ఎక్కువ సీట్లు పొందుతున్న విషయం తమ దృష్టికొచ్చిందని, ఈ అంశాన్ని నిశితంగా పరిశీలించి, ఎన్ఎంసీ నిబంధనల మేరకు అన్ని వసతులు ఉండేలా చూడాలని మంత్రి స్పష్టంచేశారు. ఆకస్మిక తనిఖీల ద్వారా ఆయా కళాశాలల్లో లోపాలను గుర్తించి తగు సవరణ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విశ్వవిద్యాలయం అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ అంశంపై తనకు క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని కనీసం ఐదు పూర్వ ప్రభుత్వ వైద్య కళాశాలలు బోధనపరంగా తొలి వంద జాబితాలో స్థానం పొందేలా చేయాలని అధికారులకు సూచించారు.

గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అదనంగా 230 ఎంబీబీఎస్, 250 పీజీ సీట్లలో ప్రవేశాలు కల్పించినట్లు విశ్వవిద్యాలయం అధికారులు మంత్రికి తెలిపారు.

**విద్యార్థుల హాజరు విషయంలో రాజీపడొద్దు :** ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం 75% హాజరు ఉన్న వైద్య విద్యార్థులు మాత్రమే వార్షిక పరీక్షలకు అర్హులని, ఈ విషయంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని మంత్రి స్పష్టంచేశారు. విద్యార్థుల హాజరు నమోదుకు ప్రస్తుతం అమలవుతున్న వ్యవస్థపై మంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. విద్యార్థుల హాజరును ఆన్ లైన్ ద్వారా



నమోదుచేసే వ్యవస్థను వెంటనే ప్రవేశపెట్టేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వైద్య కళాశాలల్లో 'బెడ్ సైడ్ ఎడ్యుకేషన్' (రోగుల పరిశీలన) ద్వారా వైద్య విద్యార్థులకు బోధించడంలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటోందని విమర్శలు వస్తున్నాయని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వానికి అవకాశం ఇవ్వరాదని మంత్రి సత్యకుమార్ యాదవ్ విశ్వవిద్యాలయం అధికారులకు స్పష్టంచేశారు. వైద్య విద్యార్థుల్లో సేవాభావం, నైతిక విలువలు పెంపొందేలా చూడాలని మంత్రి సూచించారు.

**కేంద్ర సాయం వినియోగం పెరగాలి :** 2026-27 ఆర్థిక సంవత్సరం మొత్తం వార్షిక బడ్జెట్ కేటాయింపు రూ. 18,216 కోట్లు కాగా మొదటి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో రూ. 4,130 కోట్ల వ్యయం (22.72%) జరిగినట్లు సమీక్షా సమావేశంలో ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. ప్రతిపాదిత మొత్తం కేంద్ర సాయం రూ. 2,308 కోట్లు కాగా జూన్ వరకు రూ. 357 కోట్ల(15.45%)ను వినియోగించినట్లు అధికారులు తెలిపారు. మొత్తం వ్యయం సరళి కొంతమేరకు బాగానే ఉన్నా కేంద్ర సాయాన్ని తక్కువ మోతాదులో వాడుకోవడంపై మంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇందుకుగల కారణాలను ఆయన అధికారులతో చర్చించారు. మంజూరైన నిధుల విడుదల, వ్యయానికి సంబంధించి బిల్లుల అప్ లోడిశీగ్ జాప్యంవల్ల బడ్జెటు వినియోగంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. వీటి గురించి ఆర్థిక శాఖ అధికారులతో చర్చించేందుకు సమగ్ర వివరాలను అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అశించిన దానికంటే తక్కువ వ్యయాన్ని చూపించిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరేట్ ఈ విషయం పై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికం (జులై-సెప్టెంబరు) ముగిసే నాటికి అన్ని విభాగాలతో కలిపి మంత్రిత్వ శాఖాపరంగా మొదటి ఆరునెలలకు వార్షిక బడ్జెటు, కేంద్ర సాయానికి సంబందించి, వినియోగాన్ని కనీసం 50% కు పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆయా విభాగాలు, ఏపీఎస్ఎంఐడీసీ మధ్య సమన్వయాన్ని పెంచుకుని, ప్రాధాన్యతలు నిర్ధారించుకుని అమల్లో ఉన్న నిర్మాణాల పనుల్లో వేగాన్ని పెంచి, త్వరగా పూర్తిచేయాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ స్మరణ్ రాజ్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువరన్, ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ సర్వేను వేగవంతం చేయాలి

- ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి
- డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**ములకలపల్లి జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** డిస్ట్రిబ్యూటర్ కెనాల్ భూసేకరణ సర్వేను వేగవంతంచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ములకలపల్లిమండలంలో చేపడుతున్న సీతారామలిఫ్ట్ ఇరిగేషన్ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ పనులను బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. భూసేకరణ సర్వే పనుల పురోగతిని సంబంధిత అధికారు లను అడిగి తెలుసుకోని, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సర్వే వేగవంతంచేయాలని, సర్వే సందర్భంగా ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవా లని అధికారులకు స్పష్టంచేశారు. ములకలపల్లిగ్రామ పరిధిలో మొత్తం 160ఎకరాల భూమికి సర్వే నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 22ఎకరాలుసర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. భూసర్వే నిర్వహించే సమయంలో ప్రతి భూ యజ మానికి సంబంధించిన వివరాలతోపాటు బోర్లు, సాగులో ఉన్న పంటలు, ఆయిల్‌ఫామ్ తోటలు, ఇతర శాశ్వత ఆస్తుల వివరాలను క్షుణ్ణంగా, ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా అధికారులుసమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వాతి బిందు, ఇరిగేషన్ అధి కారులు, సర్వే అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన పూజారిపై దాడి చేసిన కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన జేఏసి ఛైర్మన్ బానోతు వీరునాయక్



**కొత్తగూడెం జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** గిరిజన పూజారిపై విచక్షణా రహితంగా దాడిచేసి హత్యాయత్నం చేసిన పోలీస్‌శాఖకు చెందిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లాఎస్పీ రోహిత్‌రాజును కలిసి బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ బానోతువీరునాయక్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాల్వంచ నవభారత్‌లోని తాటిపల్లి విల్లాస్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న గిరిజన పూజారి భూక్య మంగీలాల్‌పై ఈనెల 4న అదే విల్లాస్‌లో నివాసం ఉంటున్న పోలీస్‌శాఖలో పనిచేస్తున్న సంతోష్ అనే వ్యక్తి విచక్షణార హితంగా దాడి చేసినట్లు తెలిపారు. గిరిజన పూజారి అని కూడా చూడకుండా, బంజారా జాతికి చెందిన మంగీలాల్‌ను కులంపేరు తో, అసభ్యపదజాలంతో తీవ్ర దుర్భాషలాడాడన్నారు. మంగీలాల్ కేకలు వేయడంతో విల్లాస్‌లో ఉంటున్నవారు అక్కడికి వచ్చి అతడిని కాపాడారని తెలిపారు. సిసిటీవీ పుటేజ్ కావాలంటూ సంతోష్‌సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న మంగీలాల్‌పై దాడి చేయడం విచారకరమన్నారు. ఈ విషయంపై పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ నిందితుడు పోలీస్‌శాఖకు చెందిన వ్యక్తికావడంతో ఇప్పటి వరకు కేసు నమోదుచేయలేదని, గిరిజన ఘటన మొత్తం సిసిటీవీలో రికార్డు అయినప్పటికీ పోలీసులు విచారణ చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే పోలీస్‌శాఖ వారు స్పందించి ప్రజలకు పోలీసుశాఖపై నమ్మకం కలిగించే విధంగా తక్షణమే విచారణ చేపట్టి నిందితుడిని విధుల నుండి సస్పెండ్‌చేయడంతోపాటు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షులుమాలోతు శివనాయక్, జేఏసి ట్రెజరర్ బానోతు రమేష్‌నాయక్, సేవాలాల్ సేన రాష్ట్రకార్యదర్శి భూక్య శ్రీనునాయక్, మాడల్‌పుల్‌సింగ్, రాకేష్‌నాయక్, సేవాలాల్ సేన రాష్ట్రసోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి వినోద్‌నాయక్ పాల్గొన్నారు.

### అన్నదాతలకు రైతు భరోసా నిధుల విడుదలపై

# కాంగ్రెస్ నేతల పాలాభిషేకం



**రాజన్న సిరిసిల్ల, జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడతల వారీగా విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందన్నారు. ఎకరాల పరిమితి లేకుండా అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం వర్తిస్తోందని, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఇది ఎంతో ఊరటనిస్తోందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయాన్ని పండుగలా మార్చే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను విడతల వారీగా విడుదల చేస్తోందని తెలిపారు. జూలై 4, 2026 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 67.44 లక్షల మంది రైతులకు, 1.18 కోట్ల ఎకరాలకు సంబంధించిన రూ.7,135.77 కోట్ల రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

- పెద్దఎత్తున పాల్గొన్న అభిమానులు
- వైఎస్ఆర్‌కు నివాళ్లు అర్పించిన నల్లా సురేష్‌రెడ్డి





**పాల్వంచ జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** దివంగత ముఖ్యమంత్రి,ప్రజానేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను పాల్వంచలో రెడ్డిసంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్యామలాగోపాల్ ఎడ్యుకేషన్‌ఫౌండేషన్ ఛైర్మన్ నల్లా సురేష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రెడ్డి సంఘం ప్రతినిధులు, వైఎస్ఆర్ అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి సురేష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి అనంతరం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీయంబర్స్‌మెంట్, 108అంబులెన్స్ వంటి ప్రజా సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతగా కొనియాడారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కార్పొరేటర్లు, మహిళలు, అభిమానులు, సంఘ సభ్యులు, నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పోడు భూముల సమస్యలపై 13న ఛలో ఐటిడిఏ

- విలేకర్ల సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు




**కొత్తగూడెం జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** ఏజెన్సీప్రాంతంలో వలస ఆదివాసీలు పోడు భూముల సమస్యలపై ఈనెల 13న ఛలో ఐటిడిఏ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతప్రభుత్వం పోడు భూములకుపట్టాలు ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వకపోవడం వలన నేటికీ ఆసమస్య వ్యవసాయ సీజన్లో ముందుకు వస్తోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ32వేల మందికి సుమారు లక్షా50వేలే ఎకరాలకు పోడు పట్టాలుపెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. చంద్రుగొండలో ఫారెస్ట్ రేంజర్ హత్య తర్వాత సర్వే నిలిపివేశారని అప్పటి నుండి సర్వే కొనసాగించక కొత్తగా పట్టాలు ఇవ్వకపోవడం వలన పోడుసాగుదారులు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారన్నారు. వలస ఆదివాసీ లకు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా వారికిప్రభుత్వసంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. గిరిజనులు వలస ఆదివాసీల సమస్యలపై తమ పోరాటం కొనసాగు తుందని, 13న జరిగే ఛలో ఐటిడిఏ ప్రారంభం మాత్రమేనని సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ నెల 9న సిఎం ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంగా సమస్యలపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అన్నవరపు కనకయ్య, అన్నవరపుసత్య నారాయణ, లిక్కిబాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### విజిలెన్స్ కార్యకలాపాలపై

# సింగరేణి, కోల్‌ఇండియా లిమిటెడ్ ఆఫీసర్లచే అవగాహన



**కొత్తగూడెంసింగరేణి జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** సింగరేణి సంస్థ విజిలెన్స్ విభాగం, కోల్ ఇండియాలో విజిలెన్స్ డిపార్టుమెంట్‌ల పనితీరుపై అవగాహన కల్పించడానికి సింగరేణి సంస్థ, కోల్ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న జాదవ్ అధ్యక్షతన అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నందు సింగరేణి విజిలెన్స్ సిబ్బందితో కోల్ ఇండియా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బ్రజేష్ కుమార్ త్రిపాఠిచే బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకన్నజాదవ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల, భూగర్భ గనుల గురించి, ఈఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును, బొగ్గు ఉత్పత్తితోపాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయ వంతంగా అడుగుపెట్టిందని వివరించారు. కోల్‌ఇండియా లిమిటెడ్‌లో అవలంభించే విధి విధానాలపై త్రిపాఠిచే విజిలెన్స్ అధికారులకు, ఉద్యోగులు వివరించి పరస్పర అవగాహన కల్పించారు. అంతే కాకుండాకోల్ ఇండియా అనుబంధ సంస్థలలోవిజిలెన్స్ విభాగాలు చేపట్టిన ముఖ్యమైన కార్యకలాపాలను సింగరేణి సంస్థలోఅమలు పర్చడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారుల, శ్రీవాస్తవ, అవినాష్ మదన్వాడ్, ఎస్‌వి. మురళీధర్‌రాజు, విజిలెన్స్ అధికారులు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# జోన్-III పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు..

- రాష్ట్ర స్థాయికి ఎంపికైన విజేతలు




**కరీంనగర్ ప్రతినిధి, జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** జోన్-III పరిధిలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల పోలీసు సిబ్బంది వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపర్చే లక్ష్యంతో నిర్వహించిన జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ బుధవారం విజయవంతంగా ముగిసింది. ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ సైన్స్, సైబర్ అవగాహన, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ, సెర్చ్ ఆపరేషన్స్ తదితర మొత్తం 21 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో వివిధ యూనిట్లకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతిభ కనబరిచారు. పోలీస్ శాఖలో పరిశోధనా ప్రమాణాలను పెంచడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం, సిబ్బందిలోని ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ఈ డ్యూటీ మీట్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఫోరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్రిమినల్ లాస్, మెడికో-లీగల్ టెస్ట్, లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎగ్జిబిట్స్, ఫింగర్ ప్రింట్స్ సైన్స్ వంటి ప్రధాన విభాగాల్లో కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పోలీస్ పోర్ట్రెట్, అబ్జర్వేషన్ టెస్ట్, వెహికల్ సెర్చ్, రూమ్ సెర్చ్, గ్రౌండ్ సెర్చ్, యాక్సెస్ కంట్రోల్, ట్రాకింగ్, పేలుడు పదార్థాల గుర్తింపు, నార్కోటిక్స్ గుర్తింపు, కంప్యూటర్ అవేర్‌నెస్, ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, పోలీస్ ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో కూడా వివిధ జిల్లాల సిబ్బంది విజేతలుగా నిలిచారు. డ్యూటీ మీట్‌లో ప్రథమ స్థానాల్లో నిలిచిన విజేతలు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో జోన్-III తరపున ప్రాతినిధ్యం వహించనున్నారని పోలీస్ కమిషనర్ తెలిపారు. విజేతలందరినీ అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్ జి., వేణుగోపాల్, వెంకటస్వామి, వివిధ జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జనరల్ అసిస్టెంట్‌లకు

# లాభం చేకూర్చిన సిఐటియు :మందానర్సింహారావు



**కొత్తగూడెంసింగరేణి జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** కంపెనీ అవసరాల రిత్యా అండర్‌గ్రౌండ్‌లో పనిచేసే కార్మికులు సర్ఫేస్‌కు వెళ్తే బేసిక్ కేటగిరీ తగ్గించే సర్క్యులర్‌ను సవాల్‌చేస్తూ హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కార్మికులకు ఫలితం చేకూరిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు అన్నారు. పివికెగనిలో బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం జరిగిన ఫిట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ అండర్‌గ్రౌండ్‌కార్మికులు సర్ఫేస్ కు వెళ్లే బేసిక్, కేటగిరి తగ్గించి లక్షల రూపాయలు కార్మికుల జీతం నుండి యాజమాన్యం రికవరీ చేసిందని తెలిపారు. 2009 లో వచ్చిన సర్క్యులర్ ఆధారంగా కార్మికులకు నష్టం కలిగించే దానిని నాలుగు సంవత్సరాల క్రితం భూపాలపల్లి, జేవిఆర్ ఓసి 23మంది కార్మికులతో సిఐటియు ఆధ్వర్యం లో పిటీషన్ వేయించడం ద్వారా తెలంగాణరాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కార్మికులకు అనుకూలంగా బేసిక్ తగ్గించడం, కేటగిరీ తగ్గించడం సరైంది కాదని తుది తీర్పు ఇచ్చిందన్నారు. ఇది సిఐటియు పోరాటల ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో వై.వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రమేష్‌బాబు, కూరపాటి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### మీసేవా కేంద్రాల్లో నిబంధనలు

# ఖచ్చితంగా అమలు చేయాలి : అదనపు కలెక్టర్



**బూర్గంపాడు జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** మీసేవా కేంద్రాల ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించాలంటే ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలను ప్రతి కేంద్రంలో ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు. మండల తహశీల్దార్‌కార్యాలయంలోని మీసేవా కేంద్రాల నిర్వహణపై బుధవారం సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌తోపాటు తహశీల్దార్‌ప్రసాద్, గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మీసేవా కేంద్రాల వీఎల్‌ఈలు, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతరం భద్రాచలంలోకూడా ఇదే అంశాలపై సమీక్షనిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మీసేవా కేంద్రాలు నిర్ణయించిన పని వేళలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దరఖాస్తు దారుల నుంచి అవసరం లేని భౌతిక పత్రాలను మండల రెవెన్యూ కార్యాలయాలు కోరకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ రసీదుల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, కాగితపు రసీదులకు బదులుగా దరఖాస్తు దారుల మొబైల్‌కు రసీదు సందేశం పంపించి, అవసరమైతే ఈ-ప్రింట్‌సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ప్రజలు ప్రభుత్వ సేవల కోసం మీసేవా కేంద్రాలను ఆశ్రయి స్తారని, వారితో మర్యాదపూర్వకంగా, గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకత, బాధ్యతతో సేవలు అందించడం ద్వారా ప్రభుత్వం పై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మీసేవా కేంద్రాల వీఎల్‌ఈలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా సదాశివ



**పాల్వంచ జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** కాంగ్రెస్‌పార్టీ టిపిసిసి ఎస్సీ విభాగం అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు జిల్లా ఛైర్మన్ గద్దల రమేష్ పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడిగా గోలి సదాశివరను నియమించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, కార్యకర్తల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి కేటాయించిన రాష్ట్ర, జిల్లానాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి

# ప్రణాళికపై సర్పంచ్‌లకు శిక్షణ

- 9,10తేదీల్లో మూడుకేంద్రాల్లో నిర్వహణ : డిఆర్‌డిఓ విద్యాచందన



**కొత్తగూడెం జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, అమలుపై జిల్లాలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు నియోజకవర్గాల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9న కొత్తగూడెం క్లబ్‌లో, వీరభద్ర ఫంక్షన్‌హాల్లో కొత్తగూడెం, ఇల్లందు, వైరా, భద్రాచలం, పినపాక నియోజకవర్గాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు, జూలై10న పట్వారిగూడెంలోని చలికాని ఆదమ్మ ఫంక్షన్‌హాల్లో అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించ నున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీ, గ్రామ అవసరాల గుర్తింపు, ప్రాధాన్యతల నిర్ణయం, అభివృద్ధికార్యక్రమాల రూపకల్పన, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై ఈశిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సంబంధిత నియోజకవర్గాలకు చెందిన సర్పంచ్‌లు, కార్యదర్శులు నిర్ణీత సమయంలో శిక్షణా కేంద్రాలకు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సింగరేణికి బొగ్గుబ్లాకులు కేటాయించిన కేంద్రం

- ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం : దేవకివాసుదేవరావు



**కొత్తగూడెం జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** సింగరేణి సంస్థకు కేంద్రప్రభుత్వం కేటాయించిన బొగ్గు బ్లాకులు తెలంగాణాప్రజలకు, సింగరేణి కార్మికులకు భరోసా కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని బీజెపి రాష్ట్రకోశాధికారి దేవకి వాసుదేవరావు అన్నారు. హైదరాబాద్‌లోని బీజెపి కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన మోడీ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల అవినీతి, అసమర్థపాలన, కుటుంబ రాజకీయాల కారణంగా ఒకప్పుడు బంగారు గనిగా వెలుగొందిన సింగరేణి తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. బొగ్గు గనుల శాఖామంత్రి కిషన్‌రెడ్డి కృషితో కేంద్రప్రభుత్వం నైనాబ్లాక్, తాడిచెర్ల2బగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం ద్వారా సంస్థకు కొత్త ఊపిరి పోసిందన్నారు. సింగరేణిలో గతంలో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరబల్లి రఘునాథ్, వేముల అశోక్, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీత్లా పండుగ

- మొక్కులు చెల్లించుకున్న బంజారాలు



**లక్ష్మీదేవిపల్లి జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :** మండలంలో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు నిర్వహించారు. ప్రశాంతినగర్‌లో గత 20ఏళ్లక్రితం నిలిచిపోయిన సీత్లాపండుగ వేడుకలను బంజారా సంఘాల జేఏసి ఛైర్మన్ వీరునాయక్ చొరవతో గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా లైలా బాయి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బంజారాల ఆరాధ్యదైవాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు చేసినైవేద్యాలు సమర్పించి వారి వారి మొక్కులు చెల్లించారు. అనంతరం వీరునాయక్ మాట్లాడుతూ.. బంజారాలు నిర్వహించుకునే సీత్లా పండుగను రెండు దశాబ్దాల క్రితం అనివార్య కారణాలతో నిలిపివేశారని, బంజారాల సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో జేఏసి ఆధ్వర్యంలో తిరిగి ఇక్కడ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో చందర్‌నాయక్, వెంకన్ననాయక్, కిషన్‌నాయక్, బబులాల్‌నాయక్, జయరాంనాయక్, విష్ణుప్రసాద్, నరేష్‌నాయక్, శైలజబాయి, పద్మబాయి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.జ్వరం, జలుబు, దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు రెండు నుంచి మూడు రోజుల పాటు కొన సాగితే వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను సందర్శించి వైద్య పరీక్షలు చేయించు కోవాలని కలెక్టర్ తెలిపారు. స్వీయ చికిత్సకు పాల్పడకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధులు తీవ్రం కాకుండా నివారించవ చ్చని అన్నారు. సీజనల్ వ్యాధుల నివార ణలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిస రాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇళ్ల పరిస రాల్లో నీరు నిల్వ ఉండే పరిస్థితులను పూర్తిగా నివారించాలని, నిల్వ నీటిలోనే దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న పాత టైర్లు, పాత ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, డబ్బాలు, బకెట్లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ పరిశీలించి శుభ్రం చేయాలని సూచించారు. ఇంటి నీటి ట్యాంకులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు మూతలు వేసి ఉంచాలని తెలిపారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, స్థానిక సంస్థలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.జ్వరం, జలుబు, ఒళ్లునొప్పులు, తలనొప్పి లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ కుటుంబాన్ని, సమాజాన్ని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన

## సర్దార్ పుటం, కొత్త సీతారాములు



**హైదరాబాద్, (జర్నలిస్ట్ ఫైల్) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ఖమ్మం జిల్లా గౌరవాధ్య క్షులు కొత్త సీతారాములు సత్కరించారు. ఎంపీ,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రవిచంద్రను బుధవారం సాయంత్రం పురుషోత్తమ రావు, సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసి కండువాతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి : బుచ్చిబాబు

**ఖమ్మం, జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :**



దేవాలయాల అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని ఛైర్మన్ మందా బుచ్చిబాబు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా, రఘునాధపాలెం మండలం, రఘునాథ పాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ మందా బుచ్చిబాబు ఆధ్వర్యంలో మన గుడి పురోహితులు హరీష్ శర్మ సమక్షంలో స్వామివారి దేవస్థానం నందు "ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇంగువ రామకృష్ణ "చేత "పురాణపండ శ్రీనివాస్" "నన్నేలు నా స్వామి" పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది.స్వామివారి భజన కార్యక్రమానికి హాజరయ్యే భక్తులందరికీ పుస్తకాలు వితరణ చేయడం జరిగింది. రఘునాధపాలెం చరిత్రలో ఎప్పుడు లేని విధంగా గుడిలో గీతా పారాయణం లో 50 సంవత్సరాలు అనుభవజ్ఞులైన వారి చేత, భగవద్గీత హనుమాన్ చాలీసా, మణిదీపం, పారాయణం చేయించ డాన్ని చూసి చాలా ఆనందాన్ని కలిగించిందని, హిందూ ధర్మాన్ని, మన సాంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని మన గుడి చైర్మన్ మందా బుచ్చిబాబు ఇలాంటి కార్యక్ర మాలను నిర్వహిస్తున్నది చూసి చాలా సంతోషం కలిగించింది. దీని వలన ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికత, మానసిక పరివర్తన, భక్తి భావం, భక్తిశ్రద్ధలతో మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఈ గుడికి వచ్చే భక్తులందరికీ కూడా త్వరలో " భగవద్గీత" పుస్తకాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని కార్యక్రమంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్ర మంలో చావా సరోజినీ, తక్కెలపాటి లక్ష్మి , నల్లమోతు కవిత, కన్నేటి రజిత, కన్నేటి పూర్ణయ్య, మైలవరపు రాంబద్రయ్య, ఖాజా మియా, అక్కి సహదేవు, అక్కి మల్లయ్య, తక్కెళ్ళ పాటి పద్మ, రమణ, పరమే శ్వరి, తన్నీరు వినోద, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# దమ్మన్నపేటలో పారిశుధ్య పనులు



**తలకొండపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నిలిచిన నీటిని, డ్రైనేజీలను ధర్పల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఆదివారం సర్పంచ్ వసంత రమేష్ దగ్గరుండి శుభ్రం చేయించారు. అనంతరం దోమల నివారణకు డ్రైనేజీల వద్ద రసాయన మందులను స్ప్రే చేయించారు.ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మురికి కాలువలలో వ్యర్థ పదార్థాలను, గాజు సీసాలను వేసి కాలువలను పూడ్చవద్దని, పారిశుధ్య రక్షణకు సహకరించాలని సూచించారు.

# గంజాయి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు సారా చుక్క లేకుండా చేయటమే లక్ష్యం - ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి

**నేలకొండపల్లి, జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :**



గంజాయి రవాణా లేకుండా జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రారంభం కు సిద్ధంగా ఉన్న నేలకొండపల్లి ఎక్సైజ్ కార్యాలయం భవనం ను సందర్శించారు. ప్రారంభం కు.సంబంధించిన ఏర్పాట్లు ను పరిశీలించారు. తక్షణమే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వారం రోజులలో ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు... ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని గంజాయి ఎట్టి 'పరిస్థితులలో రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. బోర్డర్ లో మొబైల్ టీమ్ లు నిత్యం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సారా చుక్క లేకుండా చేయటమే శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఎక్కడైనా సారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఇస్తే తక్షణమై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో బైండోవర్ లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బైండోవర్ ను ఉల్లంఘిస్తే జైలు శిక్ష మరియు రూ.1 లక్ష జరిమానా తప్పదని హెచ్చరించారు. గతంలో బెల్లం విక్రయాలు చేసిన వారి ప్రాంతాలను రెగ్యూలర్ గా తనీఖీలు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల విక్రయాలను అడ్డుకునేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ ఉన్నారు.

# కూకట్‌పల్లిలో త్రినాథ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫిట్‌నెస్ అకాడమీ నూతన శాఖ ప్రారంభం



**కూకట్‌పల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో త్రినాథ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫిట్‌నెస్ అకాడమీ నూతన శాఖ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై అకా డమీని ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, స్వీయరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంలో మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నేటి సమాజంలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా ఎంతో అవసరమని, అందుకు ఇలాంటి ఫిట్‌నెస్, మార్షల్ ఆర్ట్స్ అకాడమీలు దోహదపడతాయని పేర్కొన్నారు.అకాడమీలో శిక్షణ పొందుతున్న చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన కరాటే, కిక్‌బాక్సింగ్ విన్యాసాలను వీక్షించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి ప్రతిభను అభినందిం చారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగా ణతో పాటు దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అకాడమీ వ్యవ స్థాపకుడు త్రినాథ్‌ను అభినందిస్తూ, యువతను ఆరోగ్యవంతమైన, క్రమశి క్షణతో కూడిన జీవితానికి తీర్చిదిద్దే ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అకాడమీ శిక్షకులు, క్రీడాకారులు, తల్లిదం డ్రులు, స్థానిక ప్రముఖులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్నాథ రథయాత్రకు భక్తులు తరలిరండి - అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



**నేలకొండపల్లి, (జర్నలిస్ట్ ఫైల్) :** గంజాయి రవాణా లేకుండా జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రారంభం కు సిద్ధంగా ఉన్న నేలకొండపల్లి ఎక్సైజ్ కార్యాలయం భవనం ను సందర్శించారు. ప్రారంభం కు.సంబంధించిన ఏర్పాట్లు ను పరిశీలించారు. తక్షణమే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వారం రోజులలో ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు... ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని గంజాయి ఎట్టి 'పరిస్థితులలో రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా సరి హద్దులలో ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. బోర్డర్ లో మొబైల్ టీమ్ లు నిత్యం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సారా చుక్క లేకుండా చేయటమే శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఎక్కడైనా సారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఇస్తే తక్షణమై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. జిల్లాలో బైండోవర్ లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బైండోవర్ ను ఉల్లంఘిస్తే జైలు శిక్ష మరియు రూ.1 లక్ష జరిమానా తప్పదని హెచ్చరించారు. గతంలో బెల్లం విక్రయాలు చేసిన వారి ప్రాంతాలను రెగ్యూలర్ గా తనీఖీలు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల విక్రయాలను అడ్డుకునేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ విలేకర్ల సమావే శంలో నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ ఉన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం కోసం కన్వర్జెన్స్ సమావేశం

**షాద్‌నగర్, (జర్నలిస్ట్ ఫైల్) :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం–2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రేపు ఉదయం 10:30 గంటలకు కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించనున్నట్లు కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి తెలిపారు ఈ సమావేశానికి విద్యాశాఖ నుంచి మండల విద్యాధికారి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఐసీడీఎస్ శాఖ నుంచి సీడీపీఓతో పాటు అన్ని సూపర్వైజర్లు ఐడీపీఓ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారుసమావేశంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణకు సంబంధించిన మైక్రో ప్లానింగ్ శాఖల వారీగా బాధ్యతల స్పష్టీకరణ నివేదికల సమర్పణ విధానం లక్ష్యాల సాధన వంటి అంశాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో సంబంధిత శాఖల సమన్వయం ఎంతో కీలకమని అందువల్ల అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరై సహకరించాలని కొత్తూరు పీహెచ్‌సీ వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు

# ఘనంగా మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు



**ఏన్కూరు, జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను ఏన్కూర్ మండల కేంద్రంలో ప్రధాన సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని, రైతులకు ఉచిత విద్యుత్ ,పేదలకు ఆరోగ్యశ్రీ, బడుగు ,బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు, 108 అంబులెన్స్, 104 వైద్య సేవలు అందించిన మహా నేతని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదలకు వెలుగులు నింపిన గొప్ప నేతని ,ప్రతి వర్గానికి సంక్షేమం కోసం కృషిచేసిన మహనీయుడు చరిత్ర లో నిలిచిపోతారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే కాంగ్రెస్ పార్టీ కర్తవ్యం గా ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలూ నాయక్, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, చందులాల్ నాయక్, రేపల్లెవాడ సర్పంచ్ సురేష్ నాయక్, సూర్య తండ సర్పంచ్ రామకోటి, రాజలింగాల సర్పంచ్ నవీన్, మేడ ధర్మారావు, గాలిబ్,మాలోతు నరసింహారావు, చిన్న స్వామి, నన్నే ఖాన్ మజీద్ ఖాన్, పూర్ణకంటి మైసరావు,, పంతగాన నరేష్, సీతా రాములు , నిమ్మల నరేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్పేయి నగర్ ఆర్‌యూబీ పనులకు రంగం సిద్ధం



**నేరేడ్‌మేట్, (జర్నలిస్ట్ ఫైల్) :** వాజ్పేయి నగర్–నేరేడ్మెట్ రైల్వే అండర్‌బ్రిడ్జి (ఆర్‌యూబీ) నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ రాకపోకల ఏర్పాట్లపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు బుధవారం రైల్వే అధికారులు, మల్కాజిగిరి మండల రెవెన్యూ అధికారి, స్థానిక నాయకులు పనులు జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. నిర్మాణ సమయంలో వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో బద్దం పరుశురాం రెడ్డి, ఎంకన్న, మురుగేష్, చంద్రమౌళి, రాము యాదవ్, జీకే హన్మంత్ రావు, బాలకృష్ణ గుప్తా, గంగాధర్, వెంకట్‌తో పాటు స్థానిక కాలనీవాసులు సుజాత, కృష్ణ, వెంకటయ్య, భాగ్య, రాజు, శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులతో సరదాగా ముచ్చటించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, (జర్నలిస్ట్ ఫైల్) :** అందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ SiR అవగాహన కార్యక్రమంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనేదుకు వెళ్తున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ స్ట్రీట్ ఫుడ్ స్టాల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడి వ్యాపారులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే, రోజుకు ఎంత వ్యాపారం జరుగుతోంది.. వ్యాపారం ఎలా సాగుతోంది.. ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అని అడిగి తెలుసుకున్నారు. చిన్న వ్యాపారుల సమస్యలు, వారి జీవనోపాధిపై ఆసక్తిగా వివరాలు తెలుసుకోవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.తన ఫుడ్ స్టాల్‌కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావడం పట్ల వ్యాపారి ఆనందం వ్యక్తం చేశారు... MLA ప్రస్తుత ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారి అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అంచనాలను అందుకోలేక పూర్తిగా విఫలమైంది. ప్రస్తుతం ఏ వర్గం ప్రజలు కూడా సంతృప్తిగా లేరని ,కేసీఆర్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయి. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, లాడే మల్లేశం, మసూద్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర కోట్ల ఐదు లక్షల అభివృద్ధిలో భాగంగా

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి, (జర్నలిస్ట్ ఫైల్) :** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో సదాశివపేట మండల అభివృద్ధి కొరకు NREGS నిధులు 2,5 రెండు కోట్ల ఐదు లక్షల నిధులుతొ పెద్దాపూర్ గ్రామంలో NREGS నిధులతో 15, లక్షలతో సిసిరోడ్డు పనులను ప్రారంభించిన TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలోCDC చైర్మన్ గడీల రామ్ రెడ్డి గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ గారు, గ్రామ సర్పంచ్ మనీషా బాలరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ సందీప్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎం మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు బి అరుణ్ , నాయకులు చింటూ గౌడ్, నర్సింలు, బిక్షపతి, ప్రకాష్ ,నరహరి గౌడ్, మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యనే ఆయుధంగా చేసుకొని ఉన్నతంగా ఎదగాలి - ఎంఈఓ మనోహర్



**రాజేంద్రనగర్, (జర్నలిస్ట్ ఫైల్) :** ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అణగారిన,పేద వర్గాల కోసం పోరాడే ఉద్యమకారుడు,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ప్రాథమి క పాఠశాల (చిన్నకుంట బడి) ఎంఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నాయకులు విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఎంఈఓ మనోహర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మనోహర్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యనే ఆయుధంగా చేసుకుని ఉన్నతంగా ఎదగాలని అన్నారు.ప్రజల కోసం పోరాడే ఉద్యమకారుడు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులను పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థులే కాదు ప్రజల కోసం ఉద్యమకారులుగా పోరాడి ఆరోగ్యశ్రీ, పెన్షన్ పెంపు,రేషన్ కోట బియ్యం పెంపు లాంటి పేదలకు ఉపయోగపడే పథకాలను సాధించిపెట్టిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు ఉన్నదని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. చదువు విలువను గ్రహించి లక్ష్యం పెట్టుకుని విద్యార్థులు బాగా చదవాలని కోరారు.విద్య ద్వారానే మార్పు సాధ్యం కాబట్టి క్రమశిక్షణ,పట్టుదలతో చదివి గొప్ప స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.పేద వర్గాల పిల్లల భవిష్యత్తును మార్చడం కోసం,చదువు విలువను పెంచడం కోసమే ఎమ్మార్పీఎస్ విద్యా ప్రాముఖ్యత మాసంగా పెట్టుకొని చైతన్యం చేస్తున్నామని చెప్పారు.అణగారిన వర్గాల పిల్లలు ఉన్నతంగా ఎదిగేలా, ఉద్యోగాలు సాధించేలా విద్యా,విజ్ఞానము, నైపుణ్యం సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని చదువు కోసం,ప్రజల సంక్షేమం కోసమే కృషిచేస్తామని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఎఫ్ సీనియర్ జాతీయ నాయకులు సాయన్న సార్, ఎర్రోళ్ల సురేష్, లింగారం లక్ష్మయ్య అడ్వకేట్భూషణ్ కుమార్,ఆనంద్,పెంట నోళ్ళ భూషణ్ కుమార్,సిద్దార్థ,మానుగంటి శీను,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జులై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి..

## - టి. నితీష్ ధర్మతేజ, ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం సమితి..

**శేరిలింగంపల్లి, జూలై 09 (జర్నలిస్ట్ ఫైల్) :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం సమితి నాయకుడు టి. నితీష్ ధర్మతేజ తీవ్రంగా విమర్శించారు.విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోవడం, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయకపోవడం, విద్యార్థులపై ఫీజుల భారం పెంచడం, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వంటి ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు.ప్రజాస్వామ్య, లౌకిక, శాస్త్రీయ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు.ప్రధాన డిమాండ్లు..ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి.అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించా లి.ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి.విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ఉపసంహరించుకోవాలి ఆయన డిమాండ్ చేశారు.

## గర్భస్థ మరణాల నివారణకు వైద్య, ఐసీడీఎస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి



○ అధిక ప్రమాద గర్భిణులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలి : కలెక్టర్ సాయికాంత్ వర్మ

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** జిల్లాలో గర్భస్థ మరణాల నివారణకు వైద్యారోగ్య శాఖ, ఐసీడీఎస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సంయుక్త బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గర్భస్థ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి గర్భిణికి నాణ్యమైన ప్రసూతి పూర్వ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అధిక ప్రమాద గర్భిణులను ముందుగానే గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టడంతో పాటు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ, వార్డు స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గర్భిణి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

జిల్లాలో సంభవించే ప్రతి గర్భస్థ మరణ ఘటనను క్షుణ్ణంగా విశ్లేషించి, వాటి కారణాలను గుర్తించి పునరావృతం కాకుండా తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని స్పష్టం చేశారు.

సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. విజయలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసూనతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన శ్యామ్‌కు ఘనంగా వీడ్కోలు



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు సమాచార పౌర సంబంధాల శాఖలో డివిజనల్ పౌర సంబంధాల అధికారిగా పని చేస్తూ నెల్లూరు జిల్లా పౌర సంబంధాల అధికారిగా పదోన్నతిపై బదిలీపై వెళ్ళిన జె శ్యామ్ కుమార్ కు గుంటూరు కార్యాలయ అధికారులు, సిబ్బంది గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఉప సంచాలకులు లోచర్ల రమేష్ మాట్లాడుతూ పదోన్నతి పొందిన శ్యామ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావంతో శ్యామ్ కుమార్ పనిచేశారని కొనియాడారు. కార్యాలయ పనులలో తనదైన శైలిలో పని చేస్తూ అందరి అభిమానాన్ని చూరగొన్నారని చెప్పారు. అన్ని వేళల కార్యాలయ విధులకు అందుబాటులో ఉండేవారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహక సమాచార ఇంజనీర్ ఎ.కిషోర్, డివిజనల్ పౌర సంబంధాల అధికారి ఎ.వి.ఎస్ రవీంద్ర బాబు, సీనియర్ అసిస్టెంట్ డి.సురేష్, టైపిస్ట్ లు శివరామ కృష్ణ, బుజ్జి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఫిరంగిపురంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని శుక్రవారం తాడికొండ నియోజక వర్గం ఫిరంగిపురంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమం కొండవీడు ఫంక్షన్ హాల్ (వేమ రెసిడెన్సీ)లో ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అవుతుందని చెప్పారు. స్థానిక శాసన సభ్యులు, జిల్లా అధికారులు, నియోజకవర్గంలోని మండల అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులకు అందజేయవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు.

## గర్భిణీలకు బ్రహ్మం స్వామి గుడి నుంచి అన్న ప్రసాదం



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మం స్వామి గుడి నుంచి బుధవారం గర్భిణీ స్త్రీలకు ఉచితంగా అన్న ప్రసాదాన్ని పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెల 9వ తారీఖున జరుగు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ లో భాగంగా స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రానికి వచ్చు గర్భిణీ స్త్రీలకు మఠం మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆదేశాల మేరకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం గత కొంతకాలంగా నిర్వహించడం జరుగుతుంది. గ్రామాల నుంచి హెల్త్ చెకప్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలు సమయానికి ఇంటికి పోలేక పోవడాన్ని గుర్తించిన మఠం యాజమాన్యం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ అన్నదానం నిర్వహించడంపై పలువురు గర్భిణీ స్త్రీలు మఠాధిపతులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్ హెల్త్ అసిస్టెంట్లు మాధవ,వెంకటరెడ్డి, ఏం ఎల్ హెచ్ పి లు,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,మఠం సిబ్బంది కిరణ్,అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్):** బ్రహ్మంగారి మఠం మండలంలోని రాణి బావి వైపుగా బైక్ పై వెళ్తు టైర్ లో గాలి తగ్గడం తో బైక్ ఆపి పరిశీలిస్తూ ఉండగా అటు వైపు వస్తున్నా పాల వ్యాన్ నిల్చొని ఉన్న వెల్దుర్తి పీరాంబి బాల సంజీవ రాయుడుని డీ కొట్టింది. కొన ఊపిరి తో ఉన్న పీరాంబి ని 108 సహాయంతో మైదుకూరు హాస్పెటల్ కు తరలించారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు. చికిత్స పొందుతు మృతి చెందినది. భర్త సంజీవ రాయుడుకి స్వల్ప గాయాలు అయ్యాయి. మృతి చెందిన పీరాంబి (25 )బ్రహ్మంగారి మఠం మండలం రాజు పేట గ్రామానికి చెందినది. పీరాంబిని (మృతురాలు )ఖాజీపేట కు చెందిన సంజీవ రాయుడుకు 7సంవత్సరాల క్రితం పెద్దలు కుదిర్చిన వివాహం చేసారు వీరికి కుమారుడు కూతురు సంతానం పీరాంబి పుట్టినిల్లు రాజుపేటకు వచ్చి తిరిగి అత్తగారి ఇంటికి వెళ్లే సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

# ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండండి

○ ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి

○ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించండి

○ కూటమి నాయకుల సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రజలకు క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయో పరిశీలించి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. గురువారం స్థానిక తూర్పు కార్యాలయంలో కూటమి అబ్జర్వర్లు, క్లస్టర్ ఇన్చార్జులతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్ని డివిజన్లలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉంటుందని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలను గమనించి అక్కడ ఎలాంటి అవసరాలు ఉన్నాయో గుర్తించాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.350 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణానికి రూ.100 కోట్ల వరకు వెచ్చించినట్లు చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల నాణ్యత, పారదర్శకతను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజలకు ఏ చిన్న అవసరం వచ్చినా తమ కార్యాలయాన్ని ఎప్పుడైనా సంప్రదించవచ్చని సూచించారు. కూటమి నాయకులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమానికి కొద్దిరోజులు మాత్రమే గడువు ఉందని, దీనికి సంబంధించి బీఎల్వోలకు కూటమి నాయకులు సహకారం అందించాలని సూచించారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి

○ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99 శాతం పూర్తి

○ మరో ఐదు రోజులే గడువు

○ కమిషనర్ మయూర్ అశోక్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో తప్పులు లేని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ) కె. మయూర్ అశోక్ పిలుపునిచ్చారు. గురువారం బాలాజీ నగర్, ఎల్‌బీ నగర్, ఇశ్రాయేల్‌పేట, ఆర్టీసీ కాలనీల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించిన ఆయన, బీఎల్ఓలు, పర్యవేక్షణ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 25 రోజులుగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో 99 శాతం పూర్తైందని, నగరం విడిచి వెళ్లినవారు, ఇళ్లు మార్చుకున్నవారు, మరణించిన వారి వివరాలు మినహా అర్హులైన దాదాపు అన్ని ఓటర్లకు ఫారాలు అందించినట్లు చెప్పారు. సేకరించిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా సమాంతరంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

ప్రత్యేక సవరణ ప్రక్రియ ముగియడానికి మరో ఐదు రోజులే గడువు ఉన్నందున, ఎన్యుమరేషన్ ఫారాలు అందుకున్న ఓటర్లు వాటిని ఆలస్యం చేయకుండా తమ ప్రాంత బీఎల్ఓలకు అప్పగించాలని కమిషనర్ కోరారు. ప్రజల సౌకర్యార్థం సచివాలయాలు, ప్రధాన కూడళ్లు, ఇతర కీలక ప్రాంతాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా ఫారాలు సమర్పించని వారి ఇళ్లకు గురు, శుక్రవారాల్లో జీఎంసీ సిబ్బంది మరోసారి వెళ్లి ఫారాలు సేకరిస్తారని, సిబ్బంది వచ్చిన వెంటనే సంతకం చేసి అందజేస్తే వాటిని తక్షణమే డిజిటలైజ్ చేస్తామని చెప్పారు.

ఎవరైనా పొరపాటున ఓటర్ల జాబితా నుంచి తొలగింపునకు గురైనా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మయూర్ అశోక్ స్పష్టం చేశారు. కొత్తగా ఓటు నమోదు కోసం ఫారం-6, నియోజకవర్గ మార్పు లేదా ఇతర వివరాల సవరణ కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నగర ఓటర్లందరూ ఎలాంటి అపోహలకు తావు లేకుండా ఈ ప్రక్రియలో భాగస్వాములై సహకరించి ఆదర్శవంతమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్,షటిల్ కోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన



○ మంత్రి నారా లోకేష్ చొరవతో గుండిమెడ లో ఎస్సీ కమ్యూనిటీ హాల్,షటిల్ కోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొమ్మారెడ్డి కిరణ్ (నాని)

○ రూ.1.35 కోట్ల సీఎస్ఆర్ నిధులతో కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం,షటిల్ కోర్ట్, ప్రజల చిరకాల కోరిక నెరవేర్చనున్న మంత్రి నారా లోకేష్

**తాడేపల్లి (జర్నలిస్ట్ ఫైల్ ):** రాష్ట్ర ఐటి & ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని గుండిమెడ లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి టీడీపీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు, తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ (నాని)గురువారం శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంగా కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ చొరవతో గుండిమేడలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మంత్రి నారా లోకేష్ కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారని అన్నారు.

ప్రజలు ఎన్నో ఏళ్లుగా కమ్యూనిటీ హాల్ కోసం ఎదురుచూస్తుండగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ మాట నిలబెట్టుకున్నారని అన్నారు.

నిర్మాణానికి శ్రీకారం చుట్టడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. గుండి మెడ గ్రామంలో సుమారు 25 సెంట్ల స్థలంలో రూ. 1.35 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునిక ఎస్సీ కమ్యూనిటీ హాల్, షటిల్ కోర్ట్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ లీలా ప్రసాద్, ఏ ఈ రవి తేజ,టిడిపి తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు గుండిమెడ రమేష్ బాబు,టీడీపీ గుండిమెడ గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, గ్రామ ప్రధాన కార్యదర్శి నామతోటి రాంబాబు,మేకల లక్ష్మణ్ బాబు జెట్టి సతీష్,అనుమోలు వీరాంజనేయ ప్రసాద్,అనుమోలు సాంబశివరావు,ద్రోణవల్లి కోటేశ్వరరావు, వీరమాచినేని రవీంద్ర, భవన వెంకటేశ్వరరావు, కాసారనేని అంకినీడు,మట్టిపల్లి వెంకటేష్,తురక నాగరాజు, దాసరి సీతయ్య,తురక సాంబయ్య, పిల్లి పాములు మట్టిపల్లి శివాజీ, మందపాటి బాబురావు, కోపల్లె కుమార్, గుండిమెడ రమేష్, గుండిమెడ గంగాధరరావు, దంతం కమలాకరావు,కోపల్లె బుజ్జి,దాసరి నరేష్,జెట్టి సుధాకర్,కొచ్చర్ల సాంబయ్య,కొచ్చర్ల సుబ్బారావు, మేడికొండ ప్రకాశం,గుడిమెట్ల నాగరాజు,జెట్టి ఏసుపాదం,బుల్లా సంతోష్, గుండిమెడ పాములు,గుండిమెడ దిలీప్, సుద్దపల్లి ప్రేమ్ కుమార్,సుద్దపల్లి అరుణ్ కుమార్, టిడిపి నాయకులు రంగిశెట్టి నరేంద్ర,ఎం. శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

○ టీడీపీ నేత ఆకుల ఉమామహేశ్వరరావు



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ):** ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని టీడీపీ నేత ఆకుల ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన శైలా కోటేశ్వరమ్మ కు మంజూరైన రూ. 1,21,951 ల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి పత్రాన్ని గురువారం నియోజకవర్గ టిడిపి కార్యాలయం ఎం ఎస్ ఎస్ భవన్ లో పార్టీ నేత ఆకుల ఉమామహేశ్వరరావు బాధితురాలు కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్రఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి అందజేయడం జరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాలు ఆపదలో ఉన్న వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు, అత్యవసర వైద్య ఖర్చుల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతోమంది పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేయడం జరుగుతుందన్నారు.

భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సాయం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసి, నిజమైన అర్హులకు సకాలంలో అందేలా కృషి చేస్తున్న మంత్రి లోకేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ కష్టకాలంలో అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కు, స్థానిక పార్టీ నేతలకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నీలం అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి అండగా నిలిచిన మంత్రి కందుల దుర్గేష్



○ బసవతారకం హాస్పిటల్‌లో ఉచిత చికిత్సకు తక్షణ ఏర్పాట్లు చేసిన మంత్రి దుర్గేష్

○ మంత్రి దుర్గేష్ స్పందనపై హర్షం వ్యక్తం చేసిన బాధిత కుటుంబం

**నిడదవోలు,(జర్నలిస్ట్ ఫైల్) :** నిడదవోలు మండలం మునిపల్లె గ్రామానికి చెందిన 37 ఏళ్ల మానుపాటి పెద్ద పోసియ్య బోన్ క్యాన్సర్ బారిన పడి, చికిత్సకు రూపాయి లేక దిక్కుతోచని స్థితిలో తన భార్యతో కలిసి గురువారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయానికి వచ్చి మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి తమ సమస్య విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కన్నీరుమున్నీరవుతూ "ఎలాగైనా నా ప్రాణాలు కాపాడండి సార్" అని వేడుకుంటున్న ఆ యువకుడి ఆవేదన, ఆయన భార్య కళ్లల్లోని బాధ మంత్రి దుర్గేష్ మనసును కలచివేసింది. వెంటనే స్పందించిన మంత్రి దుర్గేష్ క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న ఆ కుటుంబానికి ధైర్యం చెబుతూ "బాధపడకండి.. ఈ కష్టంలో మీరు ఒంటరి కాదు, మేమున్నాం! మీకు పూర్తి ఉచితంగా వైద్యం చేయించి, పరిపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఇంటికి పంపే బాధ్యత మాది" అంటూ కొండంత భరోసానిచ్చారు. వెంటనే హైదరాబాద్‌లోని ప్రముఖ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన ఉచిత వైద్యం అందించాల్సిందిగా కోరారు. తక్షణమే అధికారిక రిఫరెన్స్ లెటర్ సిద్ధం చేయాలని తన అడిషనల్ పీఎస్ రమణను ఆదేశించారు. అంతేకాకుండా, వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లేందుకు కూడా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబ పరిస్థితిని గమనించి ఆ కుటుంబానికి దారి ఖర్చుల నిమిత్తం తనే స్వంతంగా కొంత నగదు సాయం అందించి మంత్రి దుర్గేష్ మానవత్వం చాటుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ చూపిన మానవత్వానికి, అందించిన కొండంత భరోసాకు పెద్ద పోసియ్య కుటుంబ సభ్యులు చేతులు జోడించి, కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రమాదాల నివారణ హెచ్చరిక సూచిక బోర్డుల ఏర్పాటు అభినందనీయం




○ నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ మురళీకృష్ణ

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్ ):** మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి పక్కన ఆయా ముఖ్య కూడళ్లలో ప్రమాదాల నివారణ హెచ్చరిక సూచిక బోర్డుల ఏర్పాటు చేయడం అభినందనీయమని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ అన్నారు. మంగళగిరి రూరల్ స్టేషన్ పరిధిలోని చినకాకానిఎన్నారై జంక్షన్, ఆత్మకూరు జంక్షన్,

యర్రబాలెం డాన్ బాస్కో ఉన్నత పాఠశాల కూడలి, వెస్ట్ బైపాస్ కూడలి ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న కూడళ్ళలో వాహనదారులను అప్రమత్తం చేయడానికి రూరల్ సీఐ చిరుమామిళ్ల వెంకట్ ప్రత్యేక చొరవతో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ప్రదేశాలను గుర్తించి ఇకపై అట్టి ప్రదేశాలలో ప్రమాదం జరగకుండా తగు హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనదారులు రోడ్డుపై తమ వాహనాలు బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కాకూడదన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో వాహనదారులు కూడా భాగస్వామ్యం వహించాలని ఆయన కోరారు.

## ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొల్లకైన విజయభాస్కర్



**నెల్లూరు (జర్నలిస్ట్ ఫైల్) :** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొల్లకైన విజయభాస్కర్ నియమితులయ్యారు. 1999లో బీజేపీ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన, 2002లో ఎస్సీ మోర్చా నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పార్టీ బలోపేతానికి సేవలందించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించడం పట్ల విజయభాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. తనపై విశ్వాసం ఉంచి అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

పార్టీ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ వర్గాల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తానని, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ మోర్చాను బలోపేతం చేసేందుకు కట్టుబడి పనిచేస్తానని విజయభాస్కర్ పేర్కొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# ప్రత్యేక టెట్‌పై ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

- 40 మార్కులే అర్హతగా నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల సంఘాల సమన్వయ వేదిక గౌరవ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసరెడ్డి



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** 2011కు ముందు డీఎస్సీ ద్వారా నియమితులైన ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు ఉపాధ్యాయుల సంఘాల సమన్వయ వేదిక గౌరవ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేయడంతో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణల ఆధారంగా 2010కు ముందు నియమితులైన ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు కూడా టెట్‌లో ఉత్తీర్ణులు కావాల్సి వస్తోందని, దీనిపై సుప్రీంకోర్టు తీర్పుతో ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొందన్నారు. 2028 ఆగస్టు 31లోపు టెట్ ఉత్తీర్ణత సాధించాలని నిబంధన ఉండటంతో ఉపాధ్యాయుల సంఘాల సమన్వయ వేదిక టెట్‌ను పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అది సాధ్యమయ్యే వరకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని విజ్ఞప్తి చేయగా ప్రభుత్వం స్పందించడం అభినందనీయమన్నారు.

ప్రత్యేక టెట్‌ను ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించాలని, సంబంధిత సబ్జెక్టుకు సంబంధించిన ప్రశ్నలనే ఇవ్వాలని, అర్హత మార్కులను డిపార్ట్‌మెంటల్ పరీక్షల మాదిరిగా 40 మార్కులుగా నిర్ణయించాలని విద్యాశాఖను కోరినట్లు ఒంటేరు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉపాధ్యాయులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి మాధవ్‌కి ఆర్.డి. విల్సన్ అభినందనలు

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్‌ను గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి. విల్సన్ కలిసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మాధవ్ నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతమైందని, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొల్పడంతో పాటు ప్రజల్లో పార్టీకి ఆదరణ పెరిగిందని విల్సన్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అనంతరం పి.వి.ఎన్. మాధవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచితంగా 30 రోజుల ఆన్‌లైన్ ఉర్దూ కోచింగ్

- జూలై 10 నుంచి ప్రారంభం.. విద్యార్థులు, యువతకు సువర్ణావకాశం

**అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్) :** ఉర్దూ భాషను నేర్చుకోవాలనుకునే విద్యార్థులు, యువతతో పాటు ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా 30 రోజుల ప్రాథమిక ఉర్దూ ఆన్‌లైన్ కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇంటర్మీడియట్ విద్యామండలి ఉర్దూ విభాగం స్పెషల్ ఆఫీసర్ షేక్ నాగూర్‌వలి తెలిపారు. ఈ కోచింగ్ జూలై 10 నుంచి ప్రారంభమై 30 రోజుల పాటు పూర్తిగా ఉచితంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

ఈ ఆన్‌లైన్ శిక్షణలో ఉర్దూ భాషను చదవడం, రాయడం, మాట్లాడడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను సులభమైన పద్ధతిలో బోధిస్తారని తెలిపారు. ఉర్దూ భాషపై ఆసక్తి ఉన్నవారందరికీ ఈ కోచింగ్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఉర్దూ భారత సాంస్కృతిక వారసత్వంలో కీలకమైన భాష అని, దీనిని అభ్యసించడం ద్వారా విద్యార్థులకు విద్య, ఉపాధి రంగాల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని వివరించారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ స్థాయిలో ఉర్దూను అభ్యసించడం ద్వారా మాతృభాషను పరిరక్షించుకోవడంతో పాటు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కోసం స్పెషల్ ఆఫీసర్ ఉర్దూ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన షేక్ నాగూర్‌వలిని 9885139827 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బదిలీ ఉత్తర్వులు పొందిన 950 మంది ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

- సీఎస్ఈకి తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం వినతిపత్రం

**అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్) :** 2025 సాధారణ ఉపాధ్యాయుల బదిలీల్లో బదిలీ ఉత్తర్వులు పొందిన రాష్ట్రవ్యాప్తంగా సుమారు 950 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (సీఎస్ఈ)కు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వర్లు వినతిపత్రం సమర్పించారు.

వారు మాట్లాడుతూ, బదిలీ ఉత్తర్వులు జారీ ఏడాదికి పైగా గడిచినా ఇప్పటికీ సంబంధిత ఉపాధ్యాయులను రిలీవ్ చేయకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. "త్వరలో రిలీవ్ చేస్తాం", "అకాడమిక్ ఇన్‌స్పెక్టర్ల నియామకాల అనంతరం", "డీఎస్సీ ఉపాధ్యాయులు చేరిన తర్వాత", "విద్యా సంవత్సరం ముగిసిన తర్వాత", "సర్దుబాటు ప్రక్రియ పూర్తయ్యాక" అంటూ పలుమార్లు హామీలు ఇచ్చినా అమలు జరగలేదని విమర్శించారు.

రిలీవ్ కాకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు, పిల్లల విద్య, నివాసం, ఆర్థిక ఇబ్బందులు వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. బదిలీ అయిన పాఠశాలలో చేరలేక, ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలోనూ శాశ్వతంగా కొనసాగలేని పరిస్థితి ఏర్పడడంతో అనిశ్చితి నెలకొందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అన్ని రిలీవ్‌లను వెంటనే పూర్తి చేయడంతో పాటు, రిలీవ్ ప్రక్రియకు సంబంధించిన స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక, కాలపట్టికను అధికారికంగా ప్రకటించాలని సంఘం డిమాండ్ చేసింది. బదిలీ ఉత్తర్వులు జారీ చేయడం మాత్రమే కాకుండా, సంబంధిత ఉపాధ్యాయుడిని రిలీవ్ చేసి కొత్త స్థానంలో విధుల్లో చేర్చినప్పుడే బదిలీ ప్రక్రియ పూర్తయినట్లవుతుందని పేర్కొంది.

వందలాది మంది ఉపాధ్యాయులు, వారి కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న రిలీవ్‌లను తక్షణమే పూర్తి చేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

# పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి

- ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపు
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పేద విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ...సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సంక్షేమం అందిస్తున్నాం. సంక్షేమ శాఖలపై నిన్నటి సమీక్షలో డైట్ చార్జీలు 10 శాతం పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపు చేయాలని సీఎం ఆదేశించారు. హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేస్తున్నాం. రెసిడెన్షియల్ స్కూళ్లల్లో నెట్‌జీరో విధానం అమలు చేస్తాం. బయో డైవర్శిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించనున్నాం. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల మెయింటెనెన్స్ గ్రాంట్ నిమిత్తం రూ.100 కోట్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఐఐటి నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 12కి పెంచాం. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. హాస్టళు ,, గురుకులాల్లో చదువుకుంటూ ప్రతిభ కనబరిచే ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ప్రారంభిస్తాం. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను మ్యాపింగ్ చేసి నైపుణ్యం పెంచి పారిశ్రామిక అవసరాలకు వర్క్‌ఫోర్స్ సిద్ధం చేస్తాం. హాస్టళు ,, గురుకులాలు, విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఓ వైద్య విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. ముఖ్యమంత్రి సూచన మేరకు సంక్షేమ హాస్టళ్లను ఎన్ఆర్ఐలు అడాప్ట్ చేసుకునేలా వారితో సంప్రదింపులు జరుపుతాం. దివ్యాంగుల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు ఇంద్రధనస్సు తీసుకొచ్చారు. పీ4 ద్వారా రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# సత్యసాయి త్రాగునీటి పథకం కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- మంత్రి కందుల దుర్గేష్ హామీ..
- ఏడు నెలల వేతన బకాయిలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని భరోసా



**నిడదవోలు,(జర్నలిస్ట్ ఫైల్) :** తూర్పుగోదావరి జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో 90 గ్రామాలకు తాగునీరు అందిస్తున్న శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. గురువారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో కార్మికులు మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా ఐదు మండలాల్లో సుమారు 2.90 లక్షల మందికి ఈ పథకం ద్వారా నిరంతరాయంగా తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. అయితే తగిన నిధుల కేటాయింపు లేకపోవడం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు నిర్వహణ దెబ్బతిని, ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.

గత ఏడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో పాటు సైట్ నిర్వహణకు అవసరమైన నిధులు కూడా విడుదల కాకపోవడంతో పథకంలో పనిచేస్తున్న 56 మంది కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఆప్కాస్ ద్వారా ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు అందేలా శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరారు. గతంలో కందుల దుర్గేష్, అప్పటి జిల్లా కలెక్టర్ చొరవతో తమకు వేతనాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు.


వినతిపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, లక్షలాది మందికి తాగునీరు అందిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పథకం నిరంతరాయంగా కొనసాగడం అత్యంత ముఖ్యమని అన్నారు.

సత్యసాయి బాబా ఆశయాలకు అనుగుణంగా కార్మికుల వేతన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# బీజేపీ జాతీయ నేతలకు 'భారత్ రైజింగ్ ఇన్ ది మోదీ ఎరా' బహూకరణ

**అమరావతి,(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి కిలారు దిలీప్ రచించిన 'భారత్ రైజింగ్ ఇన్ ది మోదీ ఎరా' పుస్తకాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు అరుణ్ సింగ్‌కు, అలాగే కేంద్ర బీజేపీ కోఆర్డినేటర్, సరళ్ జాతీయ ఇన్‌చార్జి నూనె బాలరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు పుస్తకాన్ని అభినందించి రచయితను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కిలారు దిలీప్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో భారత్ సాధించిన అభివృద్ధి, పరిపాలనా సంస్కరణలు, ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠ పెరిగిన తీరు, ఆర్థిక, మౌలిక సదుపాయాలు, సంక్షేమం, విదేశాంగ రంగాల్లో చోటుచేసుకున్న మార్పులను సమగ్రంగా




ఈ పుస్తకంలో వివరించినట్లు తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశ పరివర్తనను పాఠకులకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ గ్రంథాన్ని రచించినట్లు పేర్కొన్నారు. అరుణ్ సింగ్, నూనె బాలరాజు తమ విలువైన సమయాన్ని కేటాయించి పుస్తకాన్ని స్వీకరించి ప్రోత్సాహం అందించినందుకు కిలారు దిలీప్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పుస్తకం దేశాభివృద్ధి ప్రయాణాన్ని తెలుసుకోవాలనుకునే ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# బీసెంట్ రోడ్‌లో హాకర్ల తొలగింపు నిలిపివేయాలి : సీఐటీయూ

**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో ప్రముఖ వాణిజ్య కేంద్రంగా ఉన్న విజయవాడ బీసెంట్ రోడ్‌లో హాకర్లను బలవంతంగా తొలగించే చర్యలను వెంటనే నిలిపివేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

దశాబ్దాలుగా అక్కడ చిరు వ్యాపారులు తక్కువ ధరలకు వస్తువులు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారని, స్మార్ట్ సిటీ పేరుతో వారి ఉపాధిని దెబ్బతీసే చర్యలు సరికావని పేర్కొంది. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు భారీ పోలీసు బలగాలతో హాకర్లను తొలగించే ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. హాకర్ల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని సీఐటీయూ కోరింది.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న ప్రాంతాల్లోనే వారికి అవకాశం కల్పించాలని, తప్పనిసరిగా తరలించాల్సి వస్తే ముందుగా ప్రత్యామ్నాయ స్థలం కేటాయించి వారి జీవనోపాధికి భంగం కలగకుండా చూడాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేసింది. బీసెంట్ రోడ్‌లోని అనేక మంది హాకర్లు మున్సిపల్ కార్పొరేషన్ జారీ చేసిన గుర్తింపు కార్డులతో వ్యాపారం నిర్వహిస్తూ పన్నులు చెల్లిస్తున్నారని తెలిపింది.

గతంలో ప్రభుత్వం వారికి రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించిందని, ఇప్పుడు వారిని తొలగించే ప్రయత్నాలు చేయడం అన్యాయమని పేర్కొంది. హాకర్ల తొలగింపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చి. నర్సింగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

# విజయవాడ "ఎంబార్కేషన్"కు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

- రాష్ట్ర హజ్ యాత్రికులకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు
- హజ్-2027 దరఖాస్తుకు ఈ నెల 20 తేదీ వరకు గడువు
- గడువు వరకు వేచి చూడకుండా దరఖాస్తు చేసుకోవాలి -మంత్రి ఫరూక్
- హజ్ సొసైటీల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్రకు వెళ్లే హాజీలందరూ విజయవాడ "ఎంబార్కేషన్" కేంద్రంను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. గన్నవరం విమానాశ్రయం నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని యాత్రికులందరూ సద్వినియోగం చేసుకోవాలని గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి కోరారు. హజ్-2027 యాత్రకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 20వ తేదీ వం-కు గడువు ఉందన్నారు. గడువు వరకు వేచి చూడకుండా హజ్ కు వెళ్లే వారంతా పూర్తి వివరాలతో తమ తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో పొందుపరిచి కేంద్ర హజ్ కమిటీకి పంపాలని సూచించారు. భారత హజ్ కమిటీ హజ్-2027 యాత్రకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసిన మేరకు,హజ్ యాత్రకు వెళ్లదలచిన వారు చివరి తేదీ కోసం వేచి ఉండకుండా, వీలైనంత త్వరగా తమ దరఖాస్తులను పూర్తి చేయాలని సూచించారు. లి లిరాష్ట్ర ప్రభుత్వం విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ను ప్రోత్సహించే ఉద్దేశంతో, విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ద్వారా హజ్ యాత్రకు బయలుదేరే ప్రతి యాత్రికునికి రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీల సంక్షేమంపై ఉన్న ప్రత్యేక శ్రద్ధతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కాగా హజ్-2026 యాత్ర సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం. ఎస్. నెం. 101 ప్రకారం విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం, గన్నవరం విమానాశ్రయం ద్వారా ప్రయాణించిన 331 మంది హజ్ యాత్రికులకు ఈనెల 1వ తేదీన రూ. 3.31 కోట్ల ఆర్థిక సహాయం విడుదల చేసి, వారి బ్యాంకు ఖాతాల్లో కూటమి ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఈ పథకం ద్వారా విజయవాడ కేంద్రాన్ని ఎన్నుకున్న 331 మంది హజ్ యాత్రికులు లబ్ధి పొందారన్నారు. హజ్-2027 యాత్రకు దరఖాస్తు చేసుకునే యాత్రికులు ఈనెల 20వ తేదీ లోపు తమ ఆన్‌లైన్ దరఖాస్తులను హజ్ కమిటీ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్సైట్ https://hajcommittee.gov.ఇన్ ద్వారా పూర్తి చేసుకోవాలన్నారు.

ఇతర రాష్ట్రాల ఎంబార్కేషన్ కేంద్రాలను ఎంచుకోవడం వల్ల వసతి, రవాణా, ఇతర సదుపాయాల విషయంలో అనవసర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో,రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం లో పక్కా ముందస్తు ప్రణాళిక, సౌకర్యాలను కల్పిస్తున్న తరుణంలో మొదటి ప్రాధాన్యతగా విజయవాడ ఎంబార్కేషన్ను ఎంపిక చేసుకోవాలని మంత్రి ఫరూక్ సూచించారు. ఇతర రాష్ట్రాల ఎంబార్కేషన్ కేంద్రాలతో పోల్చి చార్జీల వ్యత్యాసం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు.

విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు బయలుదేరే ప్రతి యాత్రికుడికి రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లా ల హజ్ సొసైటీలు, మత పెద్దలు విస్తృతంగా ప్రచారం చేసి అర్హులైన యాత్రికులు చివరి తేదీకి ముందే దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

# వైద్య చికిత్సకు సీఎం సహాయనిధి నుంచి రూ.4.76 లక్షల ఆర్థిక సాయం



- ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్) :** తెనాలి పట్టణానికి చెందిన కొట్రా రవీంద్రనాథ్ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) ద్వారా రూ.4,76,208 మంజూరైంది. తెనాలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవతో మంజూరైన ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును గురువారం లబ్ధిదారుడికి అందజేశారు.

ఈ సందర్భంగా తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రవీంద్రనాథ్‌కు ప్రభుత్వం అందించిన ఆర్థిక చేయూత కుటుంబానికి ఊరటనిచ్చిందని తెలిపారు. అవసరమైన సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం అందించడం ప్రభుత్వ మానవతా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ ఆర్థిక సహాయం అందించడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు రవీంద్రనాథ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మత్స్యకారులను వేధించింది వైసీపీనే



- రూ.13.05 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లించాం
- మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మత్స్యకారుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు లేదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రమాదాల్లో మృతి చెందిన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు చెల్లించాల్సిన రూ.3.15 కోట్ల ఎక్స్‌గ్రేషియా, రూ.9.90 కోట్ల డీజిల్ సబ్సిడీ బకాయిలు కలిపి మొత్తం రూ.13.05 కోట్లను పెండింగ్‌లో ఉంచి బాధిత కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ బకాయిలన్నింటినీ విడుదల చేసి మత్స్యకారులకు న్యాయం చేసిందని తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం పేరుతో ప్రచారం చేసుకున్నప్పటికీ, ఆచరణలో మాత్రం వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఆరోపించారు. ప్రమాదాల్లో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రకటించిన పరిహారం కూడా సకాలంలో అందలేదని, అనేక క్లెయిమ్‌లను బడ్జెట్ లేదనే పేరుతో సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉంచిందని విమర్శించారు. సముద్ర తీర ప్రాంతాల్లో భద్రతా చర్యలు తీసుకోవడంలోనూ, ప్రమాదాలపై పూర్తి సమాచారం వెల్లడించడంలోనూ గత ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇటీవల విశాఖపట్నం తీరంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టిందని అచ్చెన్నాయుడు తెలిపారు. భారత కోస్ట్ గార్డ్, భారత నౌకాదళం, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, విశాఖపట్నం పోర్టు అథారిటీతో సమన్వయం చేసి నిరంతర గాలింపు కొనసాగిస్తున్నామని చెప్పారు. అలాగే ఒడిశా తీరానికి సమీపంలో సముద్రంలో చిక్కుకున్న 10 మంది ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులను వేగంగా స్పందించి సురక్షితంగా రక్షించి విశాఖపట్నానికి తరలించామని వెల్లడించారు.

మత్స్యకారుల ప్రాణాలు, సంక్షేమం విషయంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుంటే, ఈ అంశాలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం తగదని మంత్రి అన్నారు. మత్స్యకారులకు భరోసా కల్పించాల్సిన సమయంలో వారిని రెచ్చగొట్టే రాజకీయాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ప్రత్యేక టెట్‌పై వైసీపీ దుష్ప్రచారం



- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్) :** టెట్ అంశంలో సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నప్పటికీ వైసీపీ కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2011కు ముందు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నియమితులైన ఉపాధ్యాయులు టెట్‌లో ఉత్తీర్ణులు కావాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించిందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేదని స్పష్టం చేశారు.

టెట్‌పై ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికే హామీ ఇచ్చారని, అందుకు అనుగుణంగా ప్రత్యేక టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్‌తో పాటు పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ, సర్వోన్నత న్యాయస్థానం తన నిర్ణయాన్ని కొనసాగించిందని వివరించారు. అయినప్పటికీ వైసీపీ ప్రభుత్వం మీద అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాంగోపాల్‌రెడ్డి తెలిపారు. ఓపీఎస్ అమలు, ప్రత్యేక టెట్, ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లింపు, హోంగార్డులకు సంక్షేమ చర్యలు వంటి నిర్ణయాలు ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని, ప్రభుత్వం వారి ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467